నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
29 మే 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# వైద్యసేవల్లో 'కడియాల' కోడలు
# రాజకీయాల్లో 'గొట్టిపాటి' వారసురాలు



ఆ నియోజకవర్గంలో టిడిపి క్యాడర్ ఉంది.. నడిపించే నాయకత్వం లేదు.. ఎన్నికలకు 40 రోజులు మాత్రమే సమయం.. ఉద్దండులు మాకూ సీటు కావాలన్నారు.. కానీ చంద్రబాబు ఓ అస్త్రం కోసం వేచి ఉన్నారు.. ఆమె గొట్టిపాటి లక్ష్మి.. రాజకీయాలు ఆమెకు కొత్త కాదు బాల్యం నుంచి చూస్తునే ఉన్నారు. కానీ ఆమె లక్ష్యం ప్రజాసేవ అందుకోసం ప్రజలు చేతులెత్తి మొక్కే వైద్యవృత్తి ద్వారా సేవ చేస్తూ కడియాల వారి కోడలుగా గుర్తింపు పొందారు. కానీ తాత ఆశయాన్ని నాన్న కొనసాగిస్తే నాన్న లక్ష్యాన్ని ఎవరు కొనసాగిస్తారు? ఒకవైపు ఓటమి ఎరుగని బాబాయి, తమను నమ్ముకున్న వారికి అండగా ఉండాలని అధినేత సూచన ఫలితంగా రాజకీయ ఆరంగేట్రం చేసి కేవలం నెలరోజు వ్యవధిలో దర్శి అంటే నా కుటుంబం అంటూ రాజకీయ సేవ ద్వారా గొట్టిపాటి వారసురాలిగా నిలిచారు దర్శి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి.

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

2024 సార్వత్రిక ఎన్నికలు దర్శి నియోజకవర్గంలో నూతన ఒరవడిని కొనసా గించాయి. అప్పటి వరకు తమకు అభ్యర్థి ఎవరు అంటూ ఎదురు చూసిన తెలుగుదేశం, జనసేన క్యాడర్‌కు అండగా నిలిచేలా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఓ బ్రహ్మాస్త్రంలా గొట్టిపాటి లక్ష్మిని అనూహ్యంగా ఎన్నికల బరిలో నిలిపారు. ఎన్నికలకు కేవలం 40 రోజుల సమయం ఉండగా ఆమె కూటిమి క్యాడర్‌ను దగ్గరకు తీసుకొని నేను మీ వెంట ఉంటానని నియోజవకర్గం వ్యాప్తం గా ఒక్క నిమిషం ఆలస్యం చేయ కుండా విస్తృత పర్యటనలతో ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికలు కావడంతో చెల్లాచెదురైన క్యాడర్‌ను,



నాయకత్వాన్ని ఒకతాటిపైకి తీసుకొని వచ్చిన అన్ని మండ లాలు, గ్రామాల్లో ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేసి ముందుకు నడిపించారు. అప్పటి వరకు దర్శి నియోజవర్గంలో ఉన్న కొద్దిపాటి వర్గ విభేదాలను ఆమె తన ఆలోచ నలతో రూపుమాపి ప్రతి ఒక్కరూ తెలుగు దేశం పార్టీ విజయం దిశగా పనిచేసేలా కృషి చేయడంలో గొట్టిపాటి లక్ష్మి తన మార్కు రాజకీయాన్ని ప్రదర్శించారు. తక్కువ సమయంలో విపక్షనేతలు సైతం ఆమెను ఎదుర్కొవడం

మిగతా 3లో

- 40 రోజుల్లో పార్టీని ఏకతాటిపైకి తెచ్చిన గొట్టిపాటి లక్ష్మీ
- గొట్టిపాటి లక్ష్మీకి అండగా భర్త లలిత్‌సాగర్
- ఒక్కక్షణం వృథా చేయకుండా నిత్యం ప్రజల్లోనే
- గొట్టిపాటి లక్ష్మీని ఆదరించిన దర్శి ప్రజలు
- ఇంటి బిడ్డగా అక్కున చేర్చుకున్న మహిళలు
- దర్శి రాజకీయాల్లో గొట్టిపాటి మార్కు రాజకీయం
- విస్తృత ప్రచారంలోనూ గర్భిణీకి వైద్యసేవలు అందించిన లక్ష్మీ
- అటు వైద్యవృత్తి ద్వారా ఇటు రాజకీయంగా ప్రజా సేవే లక్ష్యం
- దర్శి పీఠంపై తొలిసారిగా నారీశక్తి విజయకేతనం

# 4న కౌంటింగ్‌కు మూడంచెల భద్రత

### 6 గంటలకే రైజ్ వద్దకు అభ్యర్థులు, ఏజెంట్లు చేరుకోవాలి
### నిర్విరామంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ
### అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్ల ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ దినేష్‌కుమార్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6 గంటలకల్లా అభ్యర్థులు, వారి తరపున ఎలక్షన్, కౌంటింగ్ ఏజెంట్లు రైజ్ ఇంజనీరింగ్ కాలేజీకి చేరుకోవాల్సి ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపునకు తీసుకుంటున్న చర్యలను మంగళవారం ఆయన ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి ప్రకాశం భవనములోని స్పందన హాల్లో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లకు ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరించారు. ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఇప్పటికే తగిన శిక్షణ ఇచ్చామని, రైజ్ కాలేజీ ప్రాంగణం మొత్తానికీ మూడు అంచెల భద్రత కల్పించి సీసీ టీవీల పర్యవేక్షణలో ఉంచామని కలెక్టర్ చెప్పారు. ఈ ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు సిబ్బందికి చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు, అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా వేరువేరు బ్యారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూము పక్కనే

మిగతా 3లో





# పటిష్ట భద్రత మధ్య ఓట్ల లెక్కింపు

### జిల్లాకు వచ్చిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి
### కేంద్రాల్లో ఏర్పాట్లు, భద్రతల పరిశీలన



బాపట్ల, మేజర్‌న్యూస్: పటిష్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఎన్నికలు ముగిసిన అనంతరం జిల్లాకు వచ్చిన ఆయన బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆరు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములవద్ద ఏర్పాటుచేసిన మూడంచెల భద్రతను పరిశీలించారు. ఈసీఐ నిబంధనల మేరకు కౌంటింగ్ హాల్స్ లో భద్రత, బ్యారికేడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్స్ వద్దకు అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు వెళ్లడానికి వేర్వేరు మార్గాలను ఆయన నిశితంగా పరిశీలించారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఆర్‌ఓలతో ఆయన సమావేశమయ్యారు. స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, భద్రత చర్యలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా

మిగతా 3లో



## అప్పికట్లలో ఎన్.టి.ఆర్ జయంతి వేడుకలు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా అప్పికట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు తెలుగు ప్రజలకు చేసిన పనులను నేతలు, కార్యకర్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఇనగంటి గాంధీ, బూత్ ఇంచార్జ్ అమర్నాథ్, కుర్ర ప్రభాకర్ రావు, పూర్ణచంద్రరావు, సుబ్బారావు, సీతారామయ్య, శివన్నారాయణ, ప్రమోద్, శ్రీకాంత్, శ్రీను, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి స్వర్గయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.టిడిపి సీనియర్ నేత మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాల సృష్టికర్త శ్రీ నందమూరి తారక రామారావు అని ఆయన స్ఫూర్తి ద్వారానే భారత దేశవ్యాప్తంగా పేద వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు,తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్న మహోన్నత వ్యక్తి ఎన్టీ రామారావని అన్నారు.ఆయన అడుగుజాడల్లోనే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపిస్తున్నారని, అదే స్ఫూర్తితో రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యాన్ని ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు పాటుపడతారన్నారు, ఎన్టీఆర్ జయంతి తన పురస్కరించుకుని సీట్లు పంపిణీ చేశారు,కార్యక్రమంలో పార్టీ నాయకులుఅమ్మిశెట్టి కిషోర్, గొట్టిపాటినరహరిరావు,కొండ్రు బుల్లయ్య, ఫణికుమార్,కోగంటి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధీలోని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జంపని, వరహాపురం,బలిజేపల్లి,చావలి, పెరవలి, పెరవలిపాలెం, పెనుమర్రు,కోడిపర్రు గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు దండే సుబ్బారావు,మన్నే వేణుగోపాలకృష్ణ, దొప్పలపూడి సుధాకర్,ఉక్కుర్తి నాగేశ్వరరావు (నాగయ్య), దాది లక్ష్మణరావు,షేక్ హనీఫ్,వట్టిప్రోలు యోబు,తదితరులు ఉన్నారు.



## క్రాప గ్రామంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కొల్లూరు,మేజర్‌న్యూస్ : కొల్లూరు మండల క్రాప గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, విజయబాబు పాల్గొనిఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా విజయబాబుని క్రాప గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మడి శివ,కాసరనేని మోహన్ ,వేమూరు మండల, కొల్లూరు మండల, క్రాప గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో....

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జనసేన టిడిపి నాయకులు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నా



రావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు సురేష్, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, మొన్న, గాదే సాంబశివరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, నాగుల తిరుపతి రావు, ఏనుగుల కోటేశ్వరరావు, వీరంకి వెంకట శివ, పేరం శంకర్ బాబు, సొంటి కోటయ్య, విస్సాం శెట్టి శ్రీనివాసరావు, వై కోటయ్య స్వామి, ఉయ్యూరు శివకృష్ణ, ఆళ్ల రామకృష్ణ యాదవ్, షేక్ రాము, తాత సీతయ్య, నాగుల రామకృష్ణ, సొంటి సుబ్బయ్య, బెల్లంకొండ శీను, పేరం ఉమామహేశ్వరరావు, తాత రాము, వేము రమేష్, ఏమో మోహన్ బాబు, ముత్తయ్య, బట్టు సుధాకర్, ఓరుగంటూ శివ నాగేంద్రం, సీతారెడ్డి, కొండల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బావితరాలకు ఆదర్శం నందమూరి తారకరామారావు

కర్లపాలెం, మేజర్‌న్యూస్ : భావితరాలకు ఆదర్శం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని టీడీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నక్కల వెంకట స్వామి అన్నారు. కర్లపాలెం తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మాజీ సర్పంచ్ విజయ, నేతలు పిట్ల వసంతరెడ్డి, కట్ట సుజాత, బోయిన ముసలయ్య , నాగరాజుపాలెం సర్పంచ్ షేక్ మస్తాన్ బీ కర్లపాలెం ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా , కుమ్మరికుంట దాసు సయ్యద్ రఫి ,సమ్మెట నాగేంద్రరెడ్డి ,అంగిరేకుల ఏడుకొండలు ,కరిముల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వెండితెర వెలుగు ఎన్టీఆర్ చిరస్మరణీయులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దేశ విదేశాలలో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి, వెండితెర వెలుగు నందమూరి తారక రామారావు చిరస్మరణీయులని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.మంగళవారం మండల పరిధిలో తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు గ్రామ గ్రామాన,వాడవాడలా జరికాయి.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పలువురు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తరతరాలుగా వివక్షకు గురవుతున్న వర్గాల సాధికారిత కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారాన్ని చేపట్టారన్నారు.లక్షలాది రూపాయలు రెండు చేతుల సంపాదిస్తున్న తరుణంలో సినీ పరిశ్రమను వదిలిపెట్టి, పేద ప్రజలను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించి రెండు రూపాయలకే కిలో బియ్యం,జనతా వస్త్రాలు,అందించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.ఆయన అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీని బలోపేతం చేసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని సాయిబాబా అన్నారు.ఈ కార్యక్రమంలో జంగం శ్యాంసన్,బట్టు మల్లికార్జునరావు,యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,యడ్ల జయశీలరావు,కనపర్తి సుందర రావు,డొక్కు శ్రీనివాసరావులు, సంకటి ఉదయ భాస్కరరావు,ఇబ్రహీం బేగ్,ఇర్ఫాన్ బేగ్,లంకా మురళి,లంకా ప్రసాద్, షంషుద్దీన్,హసన్ బేగ్,వేల్పూరి వెంకట్రావు,గొట్టుముక్కల లెనిన్, కంభం సుధీర్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అదేవిధంగా వెల్లటూరు,అయిలవరం,సూరేపల్లి,



కోనేటిపురం,పల్లికోన,పెదపులివర్రు తదితరలంక గ్రామాలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మోటూరు పుణ్య శ్రీనివాసరావు, వేములపల్లి జగన్నాథరావు,జంపని వీరయ్య, మాచర్ల నాగరాజు, జొన్నాదుల వెంకటేశ్వరరావు,వాకా శేషుబాబు,గుర్రం నాగబాబు, రాయన ప్రసాదరావు,రాజులపాటి వెంకటేశ్వరరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేటి తరాల యువత ఎన్టీఆర్ నుండి స్ఫూర్తి పొందాలి: కె.వి.ఆర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య నివేదిక, బాపట్ల సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా బాపట్ల లోని ఘంటసాల విగ్రహం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాల పాటు వెండితెర రారాజుగా నిలిచి 303 చిత్రాలలో నటించారు. సినీ రంగంలో రారాజుగా వెలుగొందుతుండగానే, రాజకీయ రంగప్రవేశం చేసి ఇందులోనూ చరిత్ర సృష్టించారు. అనేక ప్రజా ప్రయోజనమైన పథకాలకు శ్రీకారం చుట్టి పేదల పెన్నిధిగా అన్న గా ఆంధ్రుల ఆరాధ్యదైవం అయ్యారు. రెండు రూపాయలకు కిలోబియ్యం, హార్స్‌పవర్‌కు తగ్గింపు ధర, జనత చీరలు, దోవతులు, ఆడపడుచులకు ఆస్థిలో సమభాగం. ప్రజలవద్దకు పాలన, మాండలిక వ్యవస్థ ఇవన్నీ ఎన్టీఆర్ ను ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిపాయి. రాజకీయాల్లో నటజీవితంలోనైనా, నిజజీవితంలోనైనా ఎన్టీఆర్ కు ఒకేలాంటి చిత్తశుద్ధి, కార్యదీక్ష ఉందని ఆయనను చూసి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని ఒక సందర్భంలో అన్నారు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం జీ రామచంద్రన్. ముందుగా ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీవి బ్రహ్మం అధ్యక్షత వహించి ఎన్టీఆర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఎస్ జి తిలక్, కే మదన్ బాబు, నాని, ఎం ప్రసన్న ఆంజనేయులు, పులిపాటి రమేష్ , రౌతు వేణుగోపాల్, ఎస్.కె సుభాని, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలు ఒంగోలులోని టిడిపి ఒంగోలు నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకులకు యువ నేత మాగుంట రాఘవరెడ్డితో పాటు టిడిపి ముఖ్య నేతలు హాజరైన కేక్ కట్ చేశారు. ముందుగా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీ రామారావు అన్నారు. పేదల గుండెల్లో సుస్థిరంగా నిలిచారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 101 జయంతి ఉత్సవాలు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన



అనంతరం మాట్లాడుతూ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని సినీ రాజకీయ చరిత్రలో ఎన్టీ రామారావు చరిత్రలో ఎప్పటికీ ఆయన పేరు సువర్ణాక్షరాలతో లిఖించ బడి ఉంటుందని ఈ సందర్భంగా కొనియాడారు . అనంతరం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు ,పాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పట్టణ మండల నాయకులు తెలుగు మహిళ తెలుగు యువత ప్రతినిధులు నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# 4న కౌంటింగ్‌కు మూడంచెల భద్రత

**మొదటి పేజీ తరువాయి** కౌంటింగ్ హాలును ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో ఆయా అభ్యర్థుల ఏజెంట్లకు ప్రత్యేకంగా సీటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. ఆయా కౌంటింగ్ హాల్లోకి ప్రవేశించేందుకు నియోజకవర్గాల వారీగా అభ్యర్థులకు, ఏజెంట్లకు ప్రత్యేక రంగులలో ఉండే గుర్తింపు కార్డులను ఇస్తున్నామని, ఇవే రంగులతో ఆయా కౌంటింగ్ కేంద్రాల ముందు ప్రత్యేక ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేయిస్తున్నామని అన్నారు. తద్వారా ఆయా కేంద్రాలను త్వరగా గుర్తించే వెసులుబాటు అభ్యర్థులకు, ఏజెంట్లకు ఉంటుందని, భద్రతాపరమైన సమస్యలు కూడా రాకుండా ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఉదయం 6 గంటలకే అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూములను ఓపెన్ చేస్తామని కలెక్టర్ చెప్పారు. కౌంటింగ్ రూములో ఏజెంట్లు ఏ విధంగా వ్యవహరించాలో నిబంధనలను వివరించారు. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం ఏ.ఆర్.ఓ.ఝాన్సీలక్ష్మి, డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత, సంతనూతలపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా ఉన్న జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా ఉన్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఇతర నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పటిష్ట భద్రత మధ్య ఓట్ల లెక్కింపు

**మొదటి పేజీ తరువాయి** ఆయనకు వివరించారు. బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని ఆదేశించారు. కళాశాల ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయాలని చెప్పారు. సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాదని ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత కొనసాగించాలన్నారు. ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, ఆర్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.







# ఆకలి రహిత ప్రపంచం మలబార్ గ్రూప్ లక్ష్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'ఆకలి రహిత ప్రపంచం' సాధన దిశగా మలబార్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు 51,000 పోషకాహార ప్యాకెట్లను పంపిణీ చేయడానికి నిర్ణయించింది. మలబార్ గ్రూప్ ప్రారంభించి, కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమం 'ఆకలి- రహిత ప్రపంచం'. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ నిరుపేదలకు పుష్టికరమైన భోజనాన్ని అందిస్తున్నారు. ఇకపై ఈ కార్యక్రమం మరింత మంది ప్రజలకు మరియు నగరాలకు విస్తరించబడుతుంది. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్-2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ప్రారంభించబడిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కింద ప్రస్తుతం 31,000 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడుతున్నాయి. ఇకపై ఈ సంఖ్యను పెంచుతూ 51,000 పుష్టికరమైన ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడతాయి. ఈ విస్తరణ ప్రణాళికను అధికారికంగా స్టోర్ హెడ్ అతిథులకు స్వాగతం పలికి, కృతజ్ఞతలు తెలియజేశారు.



# టి డి జనార్ధన్‌ను సన్మానించిన శంకర్ ప్రసాద్

బాపట్ల మేజర్ న్యూస్: హైదరాబాద్ ఫిలింనగర్ క్లబ్ వేదికగా నందమూరి తారక రామా రావు 101వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని తెలుగుదేశం పార్టీ ఎన్.టి.ఆర్ లిటరేచర్, సావనీర్ వెబ్సైట్ కమిటీ చైర్మన్ టి డి జనార్ధన్ ను మర్యాదపూర్వకంగా కలసి సత్కరించిన యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీదుల శంకర్ ప్రసాద్. ఈ సందర్భంగా వారు ఇరువురి మధ్య జరిగిన సంభాషణ లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి విజయానికి కృషిచేసిన ముఖ్యులందరికీ సముచిత స్థానం లభిస్తుందని పార్టీ బలోపేతానికి యానాదుల కృషి మరువలేనిదని పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కచ్చితంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి యానాదులు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని జనార్ధన్ హామీ ఇచ్చినట్టు శంకర్ ప్రసాద్ తెలిపారు.





# జనసేన నాయకుల రక్తదానం హర్షణీయం: మాగుంట రాఘవరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు రిమ్స్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో జనసేన నాయకులు కళ్యాణ్ ముత్యాల, రావూరి బుజ్జి ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయులు యువనాయకులు మాగుంట రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన కార్యకర్తలు రక్తదానం చేశారు. అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, కోలా ప్రభాకర్, రాంబాబు, పలువురు పాల్గొన్నారు.

# అందుబాటులో సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాలు

రేపల్లె మేజర్ న్యూస్: రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు అందజేస్తున్నట్లు రేపల్లె డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సయ్యద్ అక్తర్ హుస్సేన్ తెలిపారు మండలంలోని 23 రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం రాయితీపై జీలుగా పూర్తి ధర 88 రూపాయలు ఉండగా సబ్సిడీపై 44 రూపాయలకు జనుము 88 ఉండగా సబ్సిడీపై 44 రూపాయలకు పిల్లి పెసర పూర్తి ధర 134 రూపాయలు ఉండగా సబ్సిడీపై 67 రూపాయలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు ఆసక్తి కలిగిన రైతులు పట్టాదారు పాస్ పుస్తక జిరాక్స్ ఆధార్ జిరాక్స్ ఫోన్ నెంబర్ వెంట తీసుకొని సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

## నిత్యావసరాలు పంపిణీ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన స్థానిక తర్లుపాడు గ్రామంలో ఎన్టీఆర్ యూత్, టీడీపీ యువత ఆధ్వర్యంలో తెలుగు వారి కీర్తిని పెంచిన స్వర్గీయ నందమూరి జయంతి సందర్భంగా 10 మంది పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువత షేక్ అఫ్రోజ్, పిన్నిక నాని, పాదిలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యసేవల్లో కడియాల కోడలు.. రాజకీయాల్లో గొట్టిపాటి వారసురాలు

**మొదటి పేజీ తరువాయి** కష్టమనే భావనకు వచ్చారంటే ఆమె పార్టీని గెలుపు దిశగా పయనింపచేయడంలో చేసిన కృషికి నేడు దర్శిలో ప్రజలు ఆమెకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టమౌతుంది.

### ఏ రంగంలో ఉన్నా సేవే నా లక్ష్యం

మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంత రావు మనుమరాలిగా, గొట్టిపాటి నరసయ్య కుమార్తెగా గొట్టిపాటి లక్ష్మికి రాజకీయాలు కొత్త కాదు. చిన్ననాటి నుంచి తాత, తండ్రి, బాబాయి గొట్టిపాటి రవికుమార్ రాజకీయాల్లో ఎలాంటి సేవలు అందిస్తున్నారనేది ఆమెకు స్పష్టంగా తెలుసు. కానీ రాజకీయాలపై ఆసక్తి అంతగా లేని లక్ష్మి వైద్య వృత్తి ద్వారా సేవల చేయాలని హస్తవాసిగల వైద్యురాలిగా పేరుపొందారు. మెట్టినింటి సహకారం భర్త కడియాల లలిత్‌సాగర్, మామ కడియాల వెంకటేశ్వరరావు వైద్యవృత్తిలో పేరుపొందిన వారిగా ఉండటంతో ఆమె పేదలకు సేవ చేయాలని వైద్యురాలిగా తన సేవలను కొనసాగించారు. కడియాల హాస్పటల్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి నర్సారావుపేటలో కడియాల కుటుంబం ప్రజలల్లో మంచి గుర్తింపు పొందింది. ఇదే సమయంలో రాజకీయంగా సేవ చేసేందుకు గొట్టిపాటి లక్ష్మికి అవకాశం రావడంతో భర్త పూర్తి అండదండలు, మామ సహకారంతో గొట్టిపాటి వారసురాలిగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. దర్శి అభ్యర్థిగా గొట్టిపాటి లక్ష్మి కురిచేడు ప్రచారంలో ఉండగా ఫోన్ రావడంతో ప్రచారాన్ని నిలిపివేసి వెనువెంటనే గర్భిణీ ప్రాణాపాయస్థితిలో ఉన్న ప్రాంతానికి వెళ్లి గొట్టిపాటి లక్ష్మి ఆమెకు ఆపరేషన్ చేసి తల్లి, బిడ్డను క్షేమంగా ఉండేలా చేయడంతో దర్శి ప్రజలు ఆమె సేవకు ముగ్ధులయ్యారు.

### దర్శి నా కుటుంబం

దర్శి నియోజకవర్గాన్ని అక్కడి ప్రజలను ప్రతి ఒక్కరు ఓటర్లుగానే భావించారు. తమ రాజకీయ కాలం ముగిసిన తరువాత మొహం చాటేశారు. కాని గొట్టిపాటి లక్ష్మి అందుకు భిన్నంగా తన ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన భరోసా నేడు కూడా దర్శి ప్రజలు చర్చించుకొనే స్థాయికి వెళ్లింది. లక్ష్మి తన ప్రచారంలో ప్రతి ఒక్కరిని కలుస్తూ తాను మీ ఇంటి బిడ్డనని ఏ కష్టం వచ్చిన తాను అండగా ఉంటానని ఇది నా పుట్టినిల్లు అని మీ అక్కగా, చెల్లిగా ఆదరించాలని చేసిన ప్రచారంతో ప్రతి ఒక్కరూ ఆమెను తమ ఇంటి బిడ్డగా భావించారు. ముఖ్యంగా మహిళలు ఆమెను ఆదరించిన తీరు ఎంతోకాలంగా రాజకీయాల్లో ఉన్న వారిని సైతం విస్మయాన్ని కలిగిస్తుంది. గొట్టిపాటి లక్ష్మి చెప్పిన మాటలు, చేసిన వాగ్దానాలపై నమ్మకం కుదరడంతో ప్రజలు ఆమె వెంట నడిచారు. ఆమె నాయకత్వానికి తమ మద్దతు పలికి దర్శి నియోజకవర్గంలో తొలిసారిగా మహిళా అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని దర్శి పీఠంపై కూర్చోబెట్టనున్నారు.










## డాక్యుమెంట్లు పోయినవి

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, రాజీవ్‌నగర్ నివాసం రావిపూడి వెంకటేశ్వర్లు గారి కుమారుడు రావిపూడి సతీష్‌బాబు అను నేను ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా తండ్రి గారైన రావిపూడి వెంకటేశ్వర్లు గారు తే. 31-08-2004 దిన నా పేరిటకు దఖలు దస్తావేజును వ్రాయించి మార్టూరు స.రి. వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 1460/2004 రుగా రిజిష్టరు చేయించియుండగా నేను తే. 23-05-2024 దిన ఒంగోలు కర్నూల్ రోడ్డులో గల యస్.బి.ఐ. బ్యాంక్ వద్ద ఆటో ఎక్కుతుండగా ఒరిజినల్ డాక్యుమెంటు జారిపడిపోయినాయి. కావున ఎవరికైననూ దొరికిన యెడల సెల్‌నెం : 99855 58030 తెలియజేయగలరు.

**ఇట్లు రావిపూడి సతీష్‌బాబు**
**రాజీవ్‌నగర్,**
**ఒంగోలు టౌన్,**
**ప్రకాశం జిల్లా.**
**సెల్ నెం: 9985558030**

# ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ భవన్ నందు దివంగత నేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక





రామారావు 101వ జయంతి వేడుకలు సందర్భంగా ఎన్టీఆర్ భవన్లో పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి అధ్యర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పేదల ఆరాధ్య దైవం బీసీల రాజకీయ ఎదుగుదలకు చేయూతనిచ్చిన నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు కే.రామ లక్ష్మయ్య, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మానం రమేష్ బాబు, వి.సుబ్బయ్య, శాగం కొండారెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, సీనియర్ నాయకులు కైపు రామకోటి రెడ్డి, జనసేన నాయకులు తూము రవికుమార్, తోట కృష్ణ, కాపు జేఏసి రాష్ట్ర కన్వీనర్ కన్నెగంటి వెంకటేశ్వర్లు, గోపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి (చందన), ఇమ్మానుయేలు, పుల్లారెడ్డి, డాని, కిషోర్, సురేష్, భద్దులు శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆంధ్రుల ఆరాధ్యదైవం విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగుదేశం వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి



నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను టీడీపీ అధిష్టానం పిలుపుమేరకు కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు సూచనలమేరకు మంగళవారం మండల టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ యూనిట్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, డి.తిరపతయ్య, కె.మహబూబ్ బాషా, కె.యేసురత్నం, పోకల మాల్యాద్రి,



తోట వెంకటేశ్వర్లు, కశీదు నారాయణ, సంగిశెట్టి చినఆదెయ్య, షేక్ ఖాజా, బి.వెంకటాద్రి, రుసుం షాన్, బండారు వెంకట రామయ్య, బోయిన జానీ, ఓంశివయ్య, యం.శ్రీనివాసులు, పోలారపు గురవయ్య, బి.రవి, వెంకటేశ్వర్లు, పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

## - భూమి నష్టపరిహారం చెల్లించలేదని జాతీయ రహదారికి రైతులు అడ్డుకాలువ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని మైదుకూరు సింగరాయకొండ 167బి జాతీయరహదారికి మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణం సమీపంలో నిర్మాణం పూర్తిచేసిన రహదారికి సి.ఎస్.పురం పట్టణానికి చెందిన బత్తుల విజయలక్ష్మి, బండారు సుశీల, బండారు గోవిందమ్మ అనురైతులు కోవిలంపాడు రెవెన్యూ



పరిధిలో సర్వేనెంబర్ 101లో 0.97 సెంట్లుభూమి జాతీయరహదారి నిర్మాణంలో కోల్పోగా భూమినష్టపరిహారం చెల్లించకుండా నిర్మాణం చేపట్టారని మంగళవారం ఉదయం ప్రొక్లెయినరుతో రహదారిపై అడ్డంగా కాలువతీసి ఇరువైపులా రాకపోకలు జరగకుండా అడ్డుకట్టలు వేశారు. దీనిపై జాతీయరహదారి గుత్తేదారుడు ఉన్నతాధికారులకు వెంటనే పిర్యాదుచేయగా అధికారులు రెవెన్యూ, పోలీసు సంబంధిత శాఖలకు చెందిన ఉన్నతాధికారులకు సమాచారం పంపించినట్లు నేషనల్ హైవే అధికారులు తెలిపారు.విషయంపై రైతులను సంప్రదించగా భూమిని సుమారు 50సంవత్సరాల క్రితం మా పెద్దలు కొనుగోలుచేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు స్థానిక రెవెన్యూ అధికారులచుట్టూ గత మూడుసంవత్సరాలుగా తిరుగుతున్న ఉన్నతాధికారులకు నివేదిక పంపించకుండా నిర్లక్ష్యం చేశారని అందుకోసం రహదారి నిర్మాణాన్ని అడ్డుకోవలసి వచ్చినట్లు రైతులు తెలిపారు. అదేవిధంగా నేషనల్ హైవే ఎఇని వివరణకోరగా భూసేకరణకు డబ్బులు జిల్లాసంయుక్త కలెక్టర్‌కు జమచేస్తామని సి.ఎస్.పురం పట్టణంలో పలువురు రైతులకు చెల్లించారని ఈపట్టాభూమికి సంబంధించి జాయింట్ కలెక్టర్‌కు జమచేసినట్లు కానీ భూమికి సంబంధించి కంప్యూటరీకరణలో గతంలో భూమికలిగిన రైతుల పేరువున్నట్లు డాక్యుమెంట్స్ పెండింగులో ఉన్నట్లు స్థానిక మండల అధికారులు పంపిన నివేదిక ప్రకారం భూమినష్టపరిహారం జెసికి జమచేసినట్లు తరువాత భూమికి సంబంధించి డాక్యుమెంట్స్ కొనుగోలు చేసిన రైతులపేర్లతో మండల రెవెన్యూ అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు పంపినట్లు ఎన్నికల హడావిడి సందర్భంగా నిధుల విడుదల ఆలస్యం అయినట్లు రైతులు జాతీయరహదారిని అక్రమంగా అడ్డుగాతవ్వి రాకపోకలకు ఆటంకాలు కలిగించడంపట్ల చట్టప్రకారం తగినచర్యలు తీసుకోవాలని ఫిర్యాదుచేసినట్లు ఎఇ తెలిపారు.

# వేసవి విజ్ఞాన శిబిరంలో గణితంలో మెళకువలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శాఖ గ్రంధాలయం నందు గ్రేడ్ వన్ గ్రంథ పాలకులు జీవి శివారెడ్డి ఆధ్వర్యంలో 12వ రోజు



వేసవి విజ్ఞాన శిబిరంను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించడం, పుస్తకములు చదివించడం, పుస్తక సమీక్ష చేయించడం, చదరంగం నేర్పించడం, బ్రైన్ గేమ్స్ ఆడించటం జరిగినది. ఈ కార్యక్రమంకు డాక్టర్ యం.శేషుకుమార్ హెచ్ఓడి, ఫిజిక్స్ సాధన డిగ్రీ కళాశాల విద్యార్థులకు గణితంతో దూరం ఎలా కొలవటం, కాంతి దాని ప్రాముఖ్యత గురించి వివరించుట జరిగినది. పాటలు పాడుట నేర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 12 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్ జైలును ఆకస్మిక తనిఖీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సబ్ జైల్‌ను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సబ్ జైల్ ను ఏ.భారతి, ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ జైల్‌లో ఉన్న అన్ని వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. వండిన ఆహార పదార్థాలను, సరుకుల నాణ్యతను పరిశీలించారు. వారికి అందుతున్న ఆహారం, ఇతర సదుపాయములు మెడికల్ వసతులు, లైబ్రరీ, వెలుతురు, మంచినీరు వసతులను విచారణలో ఉన్న ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వారిపై ఉన్న కేసుల వివరములను అడిగి తెలుసుకున్నారు. తరువాత జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలే నేరాలకు దారి తీస్తాయని, తద్వారా వారి కుటుంబ సభ్యులు ఎంతో వేదన చెందుతారని తెలియజేశారు. ఎవ్వరు



ఉద్రేకాలకు లోను కాకుండా సామరస్యంగా సమస్యలను పరిష్కరించచుకోవాలని వక్కాణించారు. తద్వారా సమాజంలో మరియు కుటుంబంలో శాంతి నెలకొంటుందని, అప్పుడే కుటుంబ అభివృద్ధికి, సమాజ అభివృద్ధి మీద దృష్టి పెట్ట గలుగుతామని జడ్జి హితవు పలికారు. అరెస్ట్, బెయిల్ గురించి తెలియజేశారు. స్వతహాగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి వారి కేసును నిర్వహించటానికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని, జైల్ అధికారుల ద్వారా సంబంధిత న్యాయసేవాసంస్థకు అర్జీ పెట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా న్యాయసేవాధికారసంస్థ సెక్రటరీ కె.శ్యాంబాబు, గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ, సబ్ జైల్ సూపరెండేంట్ యు.లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ న్యాయవాది ఎం.పిచ్చయ్య యాదవ్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, జైల్ అధికారులు పాల్గొన్నారు. సందర్శన సమయం సబ్ జైల్ నందు 12 మంది విచారణ ఖైదీలు ఉన్నారు.

# అమరావతి రైతులకు మద్దతు తెలిపిన తోకల వెంకటేశ్వర్లు

కందుకూరు, మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వంలో మోసానికి గురై నష్టపోయిన అమరావతి రైతులకు మద్దతుగా కందుకూరు మండలం మోపాడు తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. మంగళవారం అమరావతిలోని మందడ గ్రామంలో అమరావతి రైతులకు మద్దతుగా 1623వ రోజు దీక్షలో కూర్చుని రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన



ఆంధ్రప్రదేశ్‌కు ఉన్నత మైన రాజధాని కావాలని నారా చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే సుమారు 32 వేల ఎకరాలు పంటభూములను ఇచ్చిన రైతుల త్యాగాలు మరువలేనివని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో అమరావతి రైతులను నష్టపరచడమే కాకుండా అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేసిందని అ న్నారు. త్వరలో వెలవడే ఎన్నికల ఫలితాల్లో మరళా టిడిపి ప్రభుత్వం అధికారం చేపడుతుందని రాజధాని రైతులకు నాడు చంద్రబాబు చేసిన హామీల మేరకు అభివృద్ధి చేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానికులు పాల్గొన్నారు.

# సంచార జాతులు వారి జీవనాభివృద్ధిని పెంచుకోవాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: సంచార జీవితం చేస్తూ గ్రామస్థాయిలో వేస్ట్ స్పీకింగ్, గృహ సేవకులుగా పని చేస్తున్న వారి జీవన అభివృద్ధిని మెరుగుపరచడం కొరకు దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వారిని ఆ పనుల నుండి విముక్తి చేసి మెరుగైన సమాజం వైపు మలచుట కొరకు, డిబిఆర్‌సి సంస్థ కృషి చేస్తున్నదని డాక్టర్ బి.రమణమూర్తి తెలియజేశారు. మండలంలోని తూర్పు గంగవరం చెంచుకాలనీకు చెందిన ఒక మహిళకు, తాళ్లూరు గ్రామంలోనీ పాములు కాలనీ చెందిన వ్యక్తికి, చేపల వలలు, ప్లాస్టిక్ వస్తువులు డిబిఆర్‌సి నుండి వారి వ్యాపార అభివృద్ధికి ఆర్థిక సహాయం చేయడం జరిగినది ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేస్ట్ స్పీకర్స్ సంచార జాతుల వారి జీవన ప్రమాణాలు పెంచుట కొరకు ప్రభుత్వ కృషి చేస్తున్నందున, మీ కుటుంబాలు ఇంకా ఆర్థికంగా మెరుగైన ఫలితాలు సాధించు కొరకు ప్రభుత్వ ఇచ్చే రాయితీలు పొంది మీ జీవన ప్రమాణాలు పెంచుకోవాలని ఈ వృత్తుల నుండి సమాజంలో గౌరవంగా జీవించుటకు కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ గోపనబోయిన వెంకట్రావు, ఆయా కాలనీలోని పెద్దలు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ఎన్టిఆర్ జయంతి వేడుకలు





కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా కందుకూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు గారు కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. ఎన్టీఆర్ గొప్పతనం గురించి, పేద ప్రజలకు చేసిన సేవల గురించి కొనియాడారు. పట్టణ అధ్య క్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, వివిధ కమిటీలలో సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ కు నివాళులర్పించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**- ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ముత్తుముల**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్



జయంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు. ముందుగా అశోక్ రెడ్డి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచం నలుమూలల వ్యాపింప చేసిన మహనీయుడు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పునాదులు వేసిన ప్రజా నాయకుడు తారక రామారావు అని, వారి అడుగు జాడల్లో నారా చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పించే దిశగా ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డరోడ్డు నందు స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ



ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ నలుమూల లో తెలుగు జాతికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీ రామారావు కె చెందుతుందని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గాడి పత్రి వెంకటరావు పాత మాగులూరు సర్పంచ్ విజయబాబు వసంత వేణుబాబు ధూపాటి ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శేష మహాల్ కాంప్లెక్స్‌లోని టిడిపి కార్యాలయంలో టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు టిడిపి మండల



అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, ఆకు పాటి వెంకటేష్, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్,యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, మన్నం రమణయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), ఉప్పలపాటి హరిబాబు, కోటపాటి రాము, దేవరపు మాల్యాద్రి చౌదరి, నీరు కట్టు నాయబ్ రసూల్, మద్దిశెట్టి రమాదేవి, వేమూరి నవీన్, పోక వినోద్, సాంబయ్య, మోబినా మౌలాలి, కావేటి సుబ్బయ్య, మల్లికార్జున, ఆర్ఆర్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ముద్దుబిడ్డ ఎన్టీఆర్

టంగుటూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తెలుగుజాతి ముద్దుబిడ్డ అని మండల టీడీపీ అధ్యక్షులు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు పేర్కొన్నారు. టంగుటూరు ట్రంక్ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101వ జయంతి ఉత్సవాలు గణంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత బర్త్డే కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాట్లాడుతూ సినీ చరిత్రలో అన్న ఎన్టీఆర్ తిరుగులేని మహానటుడుగా వెలుగొంది తెలుగుప్రజల హృదయాలలో పేరుప్రాఖ్యతలు సంపాదించుకొని వారి ఋణం తీర్చుకోడానికి తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలలో అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పధకాలు ప్రవేశ పెట్టి తెలుగు ప్రజల గుండెల్లో



నిలిచిపోయారు తెలిపారు.తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందని తెలిపారు. ఎన్టీఆర్ లాంటి మహానాయకుడు చాలా అరుద్దుగా పుడతారని తెలిపారు ఎన్టీఆర్ ఆశయాలు కొనిసగించుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారి గుడి వద్ద రావూరి వినీల ఫౌండేషన్ నిర్వాహకులు రావురి తిరుమల రాధాకృష్ణ ఏర్పాటు చేసిన కంటి వైద్య శిభిరాన్ని మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడా చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ధర్నాసి బ్రహ్మనందం, కుందేటి వెంకట్రావు, చిట్టిబాబు, జక్కుల శ్రీను, చౌదరి, మక్కెన హరిబాబు,అబ్బూరి అభిషేక్, కామని వెంకటరావు, మొలకలపల్లి శ్రీనివాసరావు, నాగేంద్రరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చీమకుర్తిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః దేశంలో భారతరత్న ఇచ్చి గౌరవించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి సందర్బంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి



ఘననివాళులర్పించారు. ఎన్టీఆర్ "సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో రాజకీయాలలో సంక్షేమాలకు పెద్ద పీట వేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మన్నం ప్రసాదు, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టిపాటి రాఘవరావు, టిడిపి నాయకులు సూరంపల్లి హనుమంతరావు, కాట్రగడ్డ రమణయ్య, జనసేన పట్టణ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, శివ, అభి, నర్రా నాగారాజు, కాటేపల్లి యలమంద, రఫీ, మొమిన్, ఉన్నం సుబ్బారావు, రామినేని యోగయ్య, కంకణంపాటి బుజ్జి, గంగుల పార్వతి పాల్గొన్నారు.

## రీ వెరిఫికేషన్‌తో పెరిగిన చీమకుర్తి విద్యార్థి మార్కులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః బండి లౌకిక్ అనే విద్యార్థి చీమకుర్తి శ్రీ విజ్ఞాన్ హైస్కూల్ ద్వారా 2024 మార్చి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరై ఏప్రియల్ 22వ తేది విడుదలైన ఫలితాలల్లో తెలుగు సబ్జెక్ట్ నందు 90 మార్కులు, హిందీలో 94 మార్కులు రావటం జరిగింది. అయితే విద్యార్థి సంతృప్తి చెందక, పాఠశాల ద్వారా రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవటం జరిగింది.. ఈ నెల 27వ తేది రీ వెరిఫికేషన్ ఫలితాలల్లో తెలుగు సబ్జెక్టులో 8 మార్కులు, హిందిలో 1 మార్కు పెరగటంతో, మొత్తం 585 మార్కులు సాధించి, పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచినందుకు కరస్పాండెంట్ మంచా వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.శేషగిరి మరియు ఉపాధ్యాయులు బండి కౌకిక్‌ను అభినందించారు.

## తెలుగు జాతి కీర్తి పతాకం స్వర్గీయ అన్న ఎన్టీఆర్

**- అద్దంకిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు**



అద్దంకి, మేజర్ న్యూస్: తెలుగు జాతి కీర్తి పతాకం స్వర్గీయ అన్న ఎన్టీఆర్ అని బాపట్ల పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షులు నాగినేని రామకృష్ణ అన్నారు. తెదేపా వ్యవస్తాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు అద్దంకి పట్టణంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, కటారి నాగేశ్వరరావు, తెలుగుయువత అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణచంద్రరావు నేతృత్వం వహించారు. కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాగినేని రామకృష్ణ మాట్లాడుతూ చలనచిత్ర రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ తనదంటూ ప్రత్యేకతను చాటి చెప్పిన అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు ముందుకు నడవాలన్నారు. తాను బతకమే కాకుండా పదిమంది మేలు



కోరుకోవటం ఎన్టీఆర్ నైజం అన్నారు. సమాజమే.దేవాలయం, ప్రజలే దేవుళు అని నమ్మిన ఎన్టీఆర్ సూర్తిని అందరూ కొనసాగించాలన్నారు. అనంతరం కేకు కోసి అందరికీ పంచారు. పార్టీ నేతలు కాకాని అశోక్, సందిరెడ్డి.రమేష్, కుందారపు రామారావు, కరి పరమేష్, సందిరెడ్డి శ్రీనివాసరావు, ధర్మవరపు నాగేశ్వరరావు, త్రిమూర్తులు, పూనూరి నరేంద్ర, నర్రావుల ఏడుకొండలు,యర్రాకుల రామాంజనేయులు,అంకం నాగరాజు, గట్టుపల్లి రామారావు, రాజశేఖర్,శ్రీకాంత్, సుబ్బయ్య, పవన్, గోపాలకృష్ణ, నాగరాజు, స్టాలిన్,కరిమల్లా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నమోదు పారదర్శకంగా ఉండాలి




అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్తు సబ్ స్టేషన్ ల వద్ద సరఫరా వివరాల నమోదు పారదర్శకంగా ఉండాలని ఈఈ నల్లూరి మస్తాన్ రావు అన్నారు. శింగరకొండ రోడ్డులోని విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద అద్దంకి విద్యుత్తు డివిజన్ పరిధిలోని 33 ఉపకేంద్రాల వద్ద పని చేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. అద్దంకి డీఈ టి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈఈ మాట్లాడుతూ 33/11 కేవీఉపకేంద్రాల్లో పని చేసే షిఫ్ట్ ఆపరేటర్లు మరింత బాధ్యతగా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఫీడర్లకు సరఫరా జరిగిన వివరాలు,సరఫరాకు అంతరాయం కలిగిన సమయం, తిరిగి పునరుద్ధరణ జరిగిన సమయం వంటి అంశాలు క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు. ఉన్నతాధికారుల తోపాటు ప్రజాప్రతినిధులు కూడా ఉపకేంద్రాలను తనిఖీ చేసే అవకాశం ఉందన్నారు. సరఫరా చేసిన విద్యుత్తు వివరాలను అధికారులు,ప్రజాప్రతినిధులకు తెలియజేయడం ద్వారా ఆపరేటర్లు తమ నిజాయితీని నిరూపించుకోవచ్చన్నారు. దీనికితోడు క్రమం తప్పకుండా రీడింగ్ చేయనట్లయితే సిబ్బంది జీతాలు కూడా నిలుపుదల చేసే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలకు గల కారణాలు పుస్తకాల్లో నమోదు చేయడం ద్వారా సులభంగా తెలిసిపోతుందన్నారు. ఒంగోలు విద్యుత్తు డీఈఈ పద్మావతి మాట్లాడుతూ పగటి వేళల్లోనే వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్తు అందిస్తున్నట్లు చెప్పారు.షిఫ్ట్ ఆపరేటర్లకు వివిధ రకాల అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కొంతమంది సిబ్బందికి కలిగిన అనుమానాలను ఆమె పరిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు ప్రొటెక్షన్ ఏడిఈ ధనలక్ష్మి,మార్టూర్ ఏడిఈ సురేంద్రబాబు, పి ఆర్ ఈ ఏడిఈ గురవయ్య, ఏఈ లు బాలకోటేశ్వరరావు, మైలా శ్రీనివాసరావు, శివ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## జాతీయ నాయకులు చరిత్రలు అవసరం



చీరాల, మేజర్ న్యూస్: విద్యార్థులకు జాతీయ నాయకుల చరిత్రలు ఎంతో ఉపయోగ పడతాయని గ్రంథపాలకురాలు డి ధనమ్మ సూచించారు. వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం కూడా స్థానిక శాఖా గ్రంథాలయం లో విద్యార్థులకు నీతి కథలు, జాతీయ నాయకులు జీవిత చరిత్రలను వివరించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు డి ధనమ్మ విద్యార్థుల చేత అంత్యాక్షరి తదితర ఆటలను ఆడించి ఆహ్లాద పరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి వ్యవస్థాపకుని జయంతి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని నియోజకవర్గ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలం లోని ఈపూరుపాలెం గ్రామం మార్కెట్ సెంటర్ వద్ద మంగళవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎంఎం కొండయ్య ఆదేశాల మేరకు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు వారి కీర్తిని దేశ నలు మూలలకు వ్యాపించచేసిన మహోన్నత నేత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశ్వర్లు, గుద్దంటి చంద్రమౌళి, అందే ఉమామహేశ్వరరావు, విన్నకోట జగదీష్, ఆకురాతి ఏడుకొండలు, కన్నీటి శ్రీను, బూదాటి వెంకటరావు, పఠాన్ గౌస్, నాసన సాంబశివరావు, పొట్టేటి పాండురంగారావు, బూదాటి సాంబశివరావు, కాగితపు దేవి, శీలం దేవరాజు, యుగంధర్, పంచల శ్రీనివాస రావు, ఎర్రాకుల ప్రసాద్, బోయిన రమణ, బోయిన అంకయ్య, సూరగాని బాల చందు, బోయిన హానోకు, ఎర్రాకుల సుబ్బయ్య, ప్రోసా హరిబాబు, కాగిత రాంబాబు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## డీఎస్పీపై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

చీరాల, మేజర్ న్యూస్: దళిత డీఎస్పీ బేతపూడి ప్రసాద్‌పై ఆమంచి కృష్ణమోహన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ పి బోస్ మండి పడ్డారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో డీఎస్పీపై ఆమంచి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి బోస్ మాట్లాడుతూ దళిత అధికారిని దుర్భాషలాడిన ఆమంచి కృష్ణమోహన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎస్పీ బేతపూడి ప్రసాద్‌కు ఆమంచి కృష్ణమోహన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఉసురుపాటి బ్రహ్మయ్య నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తం గా దళిత ఉద్యమానికి శ్రీకారం చుడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముంగర నాగార్జున, చుట్ట సురేష్, బి అశోక్, డి డేవిడ్, చిరమల శ్రీను, అశోక్ తదితర ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిషత్తు

చీరాల, మేజర్ న్యూస్: పిల్లలను వారి తల్లిదండ్రులు పాఠశాలలకు పంపితేనే ఉజ్వల భవిషత్తు ఉంటుందని వెల్ఫేర్ సెక్రటరీ పి సురేష్ సూచించారు. దళిత బహుజన రిసోర్సు సెంటర్ ఆధ్వర్యంలో బడి బయట పిల్లలను బడిలోకి చేర్పించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక జంగిలి కోటేశ్వరరావుకాలనీలో



డిబిఆర్‌సి ఏరియా కో ఆర్డినేటర్ భగవాన్ దాస్ అధ్యక్షతన విద్యా చైతన్య ప్రచార ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా పి సురేష్ మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు బడికి తప్పని సరిగా వెళ్ళాలని, అందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుందరమ్మ, వెంకన్న, లీలా ప్రసాద్ గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## తెలుగు జాతికి స్ఫూర్తి ప్రధాత ఎన్టీఆర్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: తెలుగువారి కీర్తిని దశ దిశల వ్యాప్తి చేసిన మహోన్నత నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య గుర్తు చేశారు. స్థానిక కొత్తపేట బైపాస్ పక్కన



ఉన్న టిడిపి కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పాలన చేసిన ఏకైక ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాతాని ఉమామహేశ్వరరావు, సజ్జా హేమలత, ముప్పవరపు వీరయ్య చౌదరి, గజవల్లి శ్రీనివాసరావు, కూరపాటి పూర్ణ, గొడుగుల గంగ రాజు, దేటా నాగేశ్వరరావు, వీరభద్రయ్య, షేక్ యాసిన్, గూడూరు శివరాం ప్రసాద్, కారంపూడి పద్మిని తదితర ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి మాఫియాకు అడ్డాగా ఆంధ్రప్రదేశ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్తు పదార్థాలు విచ్చలవిడిగా వాడకం పెరిగింది. ముఖ్యంగా రాష్ట్రంలో గంజాయి మాఫియా పెచ్చరిల్లిపోయింది. గత నాలుగేళ్లలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఇరవై మూడు లక్షల కిలోల గంజాయి పట్టుబడిందంటే..పట్టుబడనిది ఎంత ఉంటుందో ఊహించడానికే కష్టం. దేశంలో పట్టుబడిన 70శాతం గంజాయి మన రాష్ట్రం నుంచి కావడం, సప్లైలో మొదటి స్థానంలో ఉండటం గమనార్హం. ఈ స్మగ్లింగ్ కోట్లు కురిపిస్తుండటంతో గంజాయి మాఫియాకు అడ్డు అదుపులేకుండా పోయింది. విద్యార్థులు, యువతే లక్ష్యంగా గంజాయి మాఫియా పనిచేస్తుండటంతో రాష్ట్రంలో అరాచక శక్తులు పెచ్చరిల్లిపోయి గ్యాంగ్ వార్, క్రైమ్ రోజురోజుకి పెరిగిపోయి విద్యార్థులు, యువకుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో రోజువారిగా గంజాయి బాబుల వీరంగం, ఆగడాలు మితిమీరి చాలా మంది ప్రాణాలు పోతున్నాయి. ఇంత జరుగుతున్న రాష్ట్రంలో నిఘా, పోలీసు వ్యవస్థ నిద్రమత్తులో మునిగిపోయారనిపిస్తుంది. గంజాయి మాఫియాలో రాజకీయ ప్రమేయం కూడా ఉందని నివేదికలు తెలుపుతున్న తరుణంలో దీనికోసం కేంద్ర ప్రభుత్వం ఎన్‌సిబి ఫోర్సని రంగంలోకి దింపిన ఎటువంటి ప్రయోజనం లేకుండాపోయింది. దేశ, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాదకద్రవ్యాల మరియు గంజాయి మాఫియాపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపి తుదముట్టించాలని మూవ్మెంట్ ఫర్ పీస్, జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్ చేశారు. అలాగే త్వరలో సంపూర్ణ మద్య నిషేధం, గంజాయి తదితర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇతర ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని తెలిపారు.

## వన్యప్రాణులను వేటాడుతున్న నలుగురు అరెస్టు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దిగువమెట్ట చెక్ పోస్ట్ వద్ద వేటాడుతున్న నలుగురిని అదుపులోనికి తీసుకున్న అటవీశాఖ అధికారులు



వన్యప్రాణులను వేటాడి కారులో తరలిస్తున్న మూడు ఉడుములను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఐదు మంది నిందితులలో ఒకరు పరారీ, పారారైన వ్యక్తిని అధికారులు గాలిస్తు న్నారన్నారు. రెండు గొడ్డళ్లతో పాటు రెండు మొబైల్ ఫోన్లు, ఓ కారును అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## ఎస్ఎస్‌సి 2024 బోర్డు వ్యాల్యూషన్‌లో తప్పుల తడక

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో 2024 బ్యాచ్ విద్యార్థిని సయ్యద్ అర్షియా భానుకు అన్ని సబ్జెక్టులలో సరాసరి 100, 99 మార్కులు వచ్చాయి. కానీ హిందీ సబ్జెక్టులో 100/40 వచ్చాయి. రిజల్ట్ వచ్చిన వెంటనే హిందీలో వచ్చిన మార్కులు చూసి నివ్వెరపోయి, కలత చెంది భాధ పడింది. అన్ని సబ్జెక్టులను బాగా రాశానని అయినా హిందీలో తక్కువ మార్కులు వచ్చిన విషయాన్ని స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ మస్తాన్ వలి, కరస్పాండెంట్ పి.ప్రకాశరావులకు తెలిపింది. వారు విద్యార్థినిని సముదాయించి రీవ్యాల్యూషన్ కోసం బోర్డుకు దరఖాస్తు చేశారు. రీ వ్యాల్యూషన్ రిజల్ట్ వచ్చాయి. హిందీలో 100/96 మార్కులు వచ్చాయి. దీంతో మొత్తం 600/592గా మార్కాపురం పట్టణంలో రెండవ




ర్యాంక్ సాధించింది. స్కూల్ వారు అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం చూపిన చొరవ, ఆదరాభిమానాలను వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి, ఆనందం వ్యక్తం చేశారు. ఎస్ఎస్‌సి బోర్డు తన ఘనకార్యాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకోవడం మానుకోవాలని వ్యాల్యూషన్ వేసేవారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సాంకేతిక లోపంతో వేమూరులో నిలిచిపోయిన రైలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: సిగ్నల్ వ్యవస్థకు సంబంధించిన సాంకేతిక లోపంతో ఒక గంట పాటు వేమూరు లో రైలు నిలిచిపోయిన సంఘటన మంగళ వారం చోటు చేసుకుంది.రేపల్లె నుంచి మధ్యాహ్నం మూడున్నర గంటలకు బయలుదేరి,తెనాలి వెళ్ళవలసిన 07875 నంబరు గల డెమో రైలు వేమూరు చేరుకునేసరికి సిగ్నల్ కు సంబంధించిన సాంకేతిక లోపంతో గంటకు పైగా నిలిచిపోయింది.రైలు వేమూరు నుంచి బయలుదేరేందుకు సిగ్నల్ రావాల్సి ఉండగా సాంకేతిక లోపంతో సిగ్నల్ రాకపోవడంతో గంటకు పైగా నిలిచిపోయింది.రైల్వే సిగ్నల్ వ్యవస్థ సిబ్బంది తక్షణం మరమ్మతులు చేసి రైలు వెళ్లేందుకు మార్గం సుగమం చేయగా గం 4.57 లకు రైలు బయలుదేరి తెనాలి వైపుకు వెళ్ళింది.రైలు గంటపాటు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సాంకేతికపరమైన కారణాలతో ఈ మధ్యకాలంలోనే పలు రైళ్లు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని రైల్వే శాఖ అధికారులు తక్షణం లోపాలను సవరించి రైలు రాకపోకలు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రైల్వే ప్రయాణికులు కోరుతున్నారు.

## సంక్షేమ పథకాలే జగనన్నను గెలిపిస్తాయి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అందించిన సంక్షేమ పథకాలే ఆయనను గెలిపిస్తాయని భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వం రావు,జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీలు ధీమా వ్యక్తం జేశారు.ఈ మేరకు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిన ఓట్ల శాతాన్ని బట్టి మరియు స్త్రీలు అత్యధికంగా ఓటు హక్కును వినియోగించుకున్న విధానాన్ని బట్టి వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల ద్వారానే,విజయాన్ని చేకూర్చి అత్యధిక మెజారిటీతో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల సీఎం అయ్యేలా చేస్తాయని మరియు వేమూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు ఎమ్మెల్యేగా గెలుపొందుతారని దీమా వ్యక్తం చేశారు. అమ్మఒడి,జగనన్న చేయూత,33 లక్షల ఇళ్ల స్థలాలు,డ్వాక్రా రుణమాఫీ,కాపునేస్తం,ఇబిసినేస్తం ఇవన్నీ మహిళలకే పెద్ద పీట వేశారని ఈ మేరకు మహిళలు అత్యధికంగా ఓటు హక్కును వినియోగించుకుని వైసీపీకే పట్టం కడతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మట్టిఖర్చులకు నగదు అందజేత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామం బక్కవారి పాలెంకి చెందిన జోగి బోడిమ్మ మరణించారు .పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాలకృష్ణ మూర్తి గారి సహాయ సహకారంతో కో ఆర్డినేటర్ పేరలి శ్రీనివాసరావు ,గేర. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం 5000 ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాగిత విజయ రాజు, వడ్లమూడి మల్లిఖార్జున్, జోగి సురేష్, మద్దిబోయిన బుల్లియ్య, జోగి బోజేష్, జోగి రత్నదాసు, కాగిత యెషయ్య ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదల గుండె చప్పుడు ఎన్టీఆర్: గొట్టిపాటి లక్ష్మి







దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించచారు. మాజీ ఎమ్మెల్యే నారాపుశెట్టి పాపారావు, టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక. తెలుగు ప్రజల ఆరాధ్య నాయకులుఅన్న ఎన్టీఆర్ జన్మదినం నేడు జరుపుకోవడం మనకెంతో గర్వకారణంఅని ఈ వేడుకల్లో పాల్గొనే అదృష్టం నాకు దక్కినందుకు నేను ఎంతో గర్వంగా భావిస్తున్నానుఅని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, ముండ్లమూరు మండల మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, నాయకులు మందలపు వెంకట్రావు, సోమేపల్లి శ్రీను, నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొనన్నారు.

**తెలుగుజాతికి కీర్తి స్ఫూర్తి అన్న ఎన్టీ రామారావు**

కురిచేడు, మేజర్‌న్యూస్: తెలుగు జాతి గొప్పతనాన్ని దేశం నడిబొడ్డున చాటి చెప్పిన మహోన్నతమైన మహా పురుషుడు నందమూరి తారక రామారావు. ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేసి తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం అహర్నిశలు కట్టించి తెలుగు ప్రజల యొక్క సగటు జీవన విధానాన్ని మార్చి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మండల వ్యవస్థను ఏర్పాటు చేసి రాజకీయాన్ని ప్రజల చెంతకు తీసుకొచ్చిన మహానేత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహానేత శ్రీ నందమూరి తారక రామారావు అని చెప్పుటలో అతిశక్తి లేదు. అలాంటి వ్యక్తి 101 జయంతి ఉత్సవాలు మండలంలోని ఆవులు మంద గ్రామంలో తెలుగు తమ్ముళ్లు ఎంత ఉత్సాహంగా జరిపారు. అలాగే కురిచేడులో టిడిపి పార్టీ కార్యాలయం నందు ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్లు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్ వ్యక్తి కాదు గొప్ప శక్తి**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎన్.టి.ఆర్ వ్యక్తి కాదు అని శక్తి అని తొమ్మిది నెలలలో పార్టీ ఏర్పాటు చెసి అధికారం చేపట్టిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు అని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూ రులోని టిడిపి కార్యాలయంలో స్వర్గీయ ఎన్టిఆర్ 101 జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ తెలుగు వారిఆత్మ గౌరవం కోసం పుట్టిన పార్టీ టిడిపి అని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మహిళకు 33 శాతం రిజర్వేష న్లు కల్పించింది రామారావు అన్నారు. అనంతరం కార్యకర్తలు సమక్షంలో కేక్‌ను గొట్టిపాటి లక్ష్మి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, వివిధ గ్రామాల టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కోలాహలంగా ఎద్దుల బండలాగుడు పోటీలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట గ్రామంలో శ్రీకోదండ సీతారామచంద్రస్వామి వార్షిక కళ్యాణోత్సవం ఉత్సవాల సందర్భంగా మంగళవారం కోలాహలంగా ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించగా దేవస్థానం కమిటీ, గ్రామపంచాయతీ పెద్దలు ప్రారంభించారు. ఈ పోటీలలో మొత్తం ఎనిమిది ఎద్దులజతలు పాల్గొనగా కడపజిల్లా పొద్దుటూరు మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన మార్తాల చంద్రఓబులురెడ్డి ఎద్దులజత ప్రథమస్థానంలో నిలిచి ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ తులాబందుల చలమయ్య నాయుడు అందజేసిన రూ.70వేలు ప్రథమబహుమతి, నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం గుంపరమానదిన్నె గ్రామానికి చెందిన కుందూరి రాంభూపాలరెడ్డి ఎద్దులజత రెండవస్థానంలో నిలిచి డిజిపేట ఎంపిటిసి మితికాల ప్రభావతి గురవయ్య అందజేసిన రూ.50వేలు ద్వితీయబహుమతి, బాపట్లజిల్లా బల్లికురవ గ్రామానికి చెందిన పావులూరి వీరాస్వామిచౌదరి ఎద్దులజత మూడవస్థానంలో నిలిచి దేవస్థానం కమిటీ అందజేసిన రూ.30వేలు తృతీయబహుమతి దక్కించుకున్నారు. అదేవిధంగా మిగతా ఐదుఎద్దులజతల యజమానులకు దేవస్థానం తరపున రూ.10వేలు చొప్పున ప్రత్యేక బహుమతులు అందజేశారు. దేవస్థానం కమిటీ పెద్దలు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పావలి పెదతిరపతయ్య, తులాబందుల చినగురవయ్య, పావలి తిరపతయ్య, గోదాసు జయరాములు(మాజీసర్పంచ్), మితికాలగురవయ్య(ఎంపిటిసి), కటకం సత్యనారాయణ, మునసబు తిరపతయ్య, జి.వెంకటేశ్వర్లు, ముత్యాల తిరుపతిరెడ్డి, పి.రామ్మూర్తిశర్మ, పావలి శ్రీహరి, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు ఉచిత వక్త శిక్షణా తరగతులు

రేపల్లె, మేజర్‌న్యూస్: మంచి ఉపన్యాసకులు కావాలనుకునే వారి కోసం స్టెప్ స్టూడెంట్స్ టీచర్స్ పేరెంట్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్ సంస్థ వారు మే నెల 30,31 తేదీలలో రెండు రోజుల పాటు గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, నెక్కల్లు గ్రామం లోని అబ్బూరి కోటేశ్వరరావు ధ్యాన మందిరం లో ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు స్టెప్ సంస్థ రేపల్లె ఇంచార్జి ప్రసాద్ మండే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం లో హాజరు అయ్యే వారికి ఉచిత వసతి భోజన ఏర్పాటు మెటీరియల్ తో పరిపూర్ణ శిక్షణ సర్టిఫికేట్ ఇవ్వబడును అని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో హాజరు కావాలని కోరుకునే వారు మే 29 వ తేదీ సాయంత్రం కల్లా వేదిక వద్దకు మూడు రోజుల కు సరిపడా బట్టలు ఏర్పాటు తో ఉండవలెనన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో మంచి ఉపన్యాసకులు కావటమే కాక వ్యక్తిత్వ వికాస బోధనలు కూడా ప్రముఖ సైకాలజిస్ట్ లచే శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణా తరగతులలో హాజరు కావాలని కోరుకునే వారు వెంటనే మీ పేరు నమోదు చేసుకొన వలెనని వారు ఆ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు రావాలనుకునే వారు తక్షణమే తమ పేర్లను ఈ క్రింది నెంబర్ లకు ఫోన్ చేసి మీ పేర్లు నమోదు చేయించుకోవాల్సిందిగా ప్రసాద్ మండే కోరారు. మరిన్ని వివరాలకు సేతు రామేశ్వర రెడ్డి (9491509440)ఎం. ధనరాజ్ (9491710716), 22 జి రమేశ్వరరా రెడ్డి (9000809409), 3.(9985158466) ప్రత్యూష సుబ్బారావు (9030644440) లను సంప్రదించవొచ్చని ప్రసాద్ మండే తెలిపారు.

# హనుమ జయంతి మహోత్సవాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల చీలు రోడు శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో వేంచేసియున్న వీరాంజనేయస్వామి వారికి మే 31,జూన్1,2 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు ఆలయ కమిటీ. ది.31-5-24 శుక్రవారం ఉ.7గం.లకు పంచామృత అభిషేకం, ఉ.9గం.లకు తిరుప్పావడసేవ సాయంత్రం 5గం. లకు స్వామి వారి జన్మనక్షత్రం పూర్వాభాద్ర సందర్భంగా ఉచిత సామూహిక సింధూరార్చన.ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనవచ్చు. ఒక కొబ్బరికాయ,అరటిపండ్లు, పూలు,తమలపాకులు తెచ్చుకోవాలని తెలిపారు.ది.1-6-24 శనివారం స్వామివారి జయంతి సందర్భంగా ఉ.7గం.లకు సింధూరార్చన, తమలపాకులు,మామిడి పండ్లతో పూజ.ఉ. 9గం. లకు శ్రీ సువర్చలా హనుమత్కాల్యాణము జరుగును. మ.3-30గం .లకు వివిధరకముల పుష్పాలు,పండ్లతో అర్చన. సా.5గం.లకు శ్రీ హనుమాన్ శోభాయాత్ర దేవాలయం వద్ద నుండి బస్టాండు,గడియార స్థంబం, భావనారాయణ స్వామి దేవాలయం వరకు అశేష ఆంజనేయ స్వామి వారి భక్తులు,భక్త,భజన ,కోలాట సమాజముల వారిచే నేత్రపర్వంగా జరుగును.ది.2-6-24 ఆదివారం ఉ.9గం.లకు మన్యసూక్త హనుమన్మహామంత్రయుక్త శాంతిహోమము,పూర్ణాహుతి,అన్నకూట మహోత్సవము,సామూహిక అన్న సంతర్పణ జరుగును పూజలలో పాల్గొనదలచినవారు ముందుగా ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు-7386444371సంప్రదించగలరు.ఆలయ అనువంశిక అర్చకులు:-మేడూరి వెంకట అప్పలాచార్యులు-9346478011 ఈ ఉత్సవముల నిర్వహణ శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంత రావు ఆధ్వర్యంలో జరుగుతాయని ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు తెలిపారు.

# ఓట్ల లెక్కింపులో ఇబ్బందులు లేకుండా చూడాలి







## రైజ్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ సుమిత్ సునీల్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపును పరిశీలించడానికి వచ్చే అభ్యర్థులు, వారి తరపు ఏజెంట్లకు సీటింగ్, బ్యారీకేడ్లు, సైన్ బోర్డుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా స్పష్టత ఉండేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రమైన ఒంగోలు శివారులోని రైజ్ ఇంజనీరింగ్ కాలేజిని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ.వి.ఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములకు వేసిన తాళాలు, సీలును వారు పరిశీలించారు. కౌంటింగ్ హాలుల్లో చేస్తున్న ఏర్పాట్లను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాంగణం మొత్తాన్నీ సీసీటీవీల ద్వారా పర్యవేక్షిస్తున్న కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. కాగా భద్రతాపరంగా చేస్తున్న ఏర్పాట్లు, తనిఖీలు, పార్కింగ్ తదితర విషయాలను ఈ సందర్భంగా కలెక్టరుకు ఎస్పీ వివరించారు. పోలీసు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యాలయాలు, వసతి గృహాలలో ప్రమాణాలు మెరుగుపరిచి ఉత్తమ ఫలితాలు సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోని హాస్టల్లో చదువుతూ ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను, ఈ దిశగా వారిని తీర్చిదిద్ది వంద శాతం ఫలితాలు సాధించిన సంక్షేమ అధికారులను మంగళవారం స్పందన హాల్లో కలెక్టర్ ప్రత్యేకంగా సన్మానించారు. అర్హులైన విద్యార్థులకు ప్రతిభ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాను విద్యారంగంలోనూ ప్రకాశవంతంగా తీర్చిదిద్దేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వసతితో పాటు సురక్షితమైన వాతావరణంలో మెరుగైన విద్యాబోధన అందేలా చూస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు సాధించిన విజయాలే ఇందుకు నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రకాశం జిల్లాకు ఉన్న ప్రధాన బలం మానవ వనరులేనని ఆయన అన్నారు. వీటిని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్తులో అన్ని రంగాల్లో జిల్లా ముందంజ వేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం, టీచర్లు చేస్తున్న మార్గదర్శకాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు చేరేలా విద్యార్థులు ఇప్పటినుంచే విద్యాభ్యాసం పై దృష్టి సారించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని హాస్టల్లోని విద్యార్థులు 89.97 శాతం మంది, బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని హాస్టల్లో విద్యార్థులు 93.53 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. కాగా ఈ పరీక్షలకు 650 మంది బిసి విద్యార్థులు హాజరు కాగా 108 మంది విద్యార్థులు 500 పైగా మార్కులను సాధించారు. సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థులు 887 మంది హాజరు కాగా 76 మంది 500 పైగా మార్పులు సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, బీ.సీ. సంక్షేమశాఖ అధికారి అంజల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పేరుతో హెడ్ మాస్టర్ చింటా విజయ భాస్కర్‌రెడ్డి మోసం

- రూ 10 లక్షలు తీసుకొని అడితే బెదిరింపులు
- కేసు పెట్టినా పోలీసులు పట్టించుకోలేదు, న్యాయం చేయండి
- మీడియాతో బాధితురాలు సంధ్య ఆవేదన





ఒంగోలు, మేజర్‌న్యూస్ : తన భర్తకు స్కూల్లో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని మా వద్ద నుండి రూ 10 లక్షల రూపాయలను కనిగిరి మండలం కంచనవారిపల్లి గ్రామం జెడ్పీ స్కూల్ హెడ్ మాస్టర్ చింటా విజయభాస్కర్ రెడ్డి తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశారని, డబ్బులు అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఒంగోలు నగరానికి చెందిన యం. సంధ్య ఆవేదన వ్యక్తం చేశారు. తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళవారం నగరంలోని ఎంసిఏ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాధితురాలు సంధ్య పూర్తి వివరాలను తెలియజేశారు. ఒంగోలు నగరం విఐపి, ఇందిర గాంధీ బొమ్మ దగ్గర నివాసం ఉండే మొహమ్మద్ సంధ్య, సాయికుమార్ భార్యభర్తలు. మా ఇంటి పక్కనే ఉన్న రమణమ్మ ఇంటికి హెడ్‌మాస్టర్ చింతా విజయ భాస్కర్‌రెడ్డి వస్తూ పోతుండేవారు. ఈ క్రమంలో వారి దంపతులకి పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో మీ భర్తకు స్కూల్లో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికారు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి హెడ్‌మాస్టర్‌కు రూ 10 లక్షలు తీసుకున్నారని బాధితురాలు సంధ్య తెలిపారు. కాలం గడిచేకొద్ది తాము మోసపోయామని గ్రహించి, హెడ్ మాస్టర్‌ను నిలదీయగా మమ్మల్నీ ఇష్టమెచ్చినట్లు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను డబ్బులు ఇవ్వను, మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరింపులకు దిగారని అన్నారు. ఈనెల 18వ తేదీన తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. 328/24 అండర్ సెక్షన్ 420 ఐపిసి క్రింద విజయ భాస్కర్‌రెడ్డి మీదన కేసు నమోదు చేశారన్నారు. కాని ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదన్నారు. ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. మాకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. పసుపుగల్లు మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి హెడ్ మాస్టర్‌కు వత్తాసు పలుకుతూ మమ్మల్నీ బెదిరిస్తున్నారని ఆరోపించారు. హెడ్ మాస్టర్ చింత విజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డిల వలన నాకు ప్రాణ హాని ఉందని, నాకు ఏమి జరిగినా వారిద్దరిదే బాధ్యత అని అన్నారు. ఉద్యోగం పేరుతో మోసం చేసిన హెడ్ మాస్టర్‌పై జిల్లా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నా డబ్బులు నాకు ఇప్పించాలని పోలీసు ఉన్నతాధికారులకు బాధితురాలు సంధ్య విజ్ఞప్తి చేశారు.

## ఓట్ల లెక్కింపు సిబ్బందికి అవగాహన కార్యక్రమం





బాపట్ల మేజర్ న్యూస్: ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్థంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులు, సిబ్బందిపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం స్థానిక ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ పి పి టి ద్వారా అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియ మాదిరిగానే ఓట్ల లెక్కింపు ఘట్టాన్ని జయప్రదంగా నిర్వహించడానికి యంత్రాంగం కంకణ బద్ధులు కావాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించామని భారత ఎన్నికల కమిషన్ ప్రశంసించిన విషయాన్ని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో కీలక దశకు చేరుకున్నామని వివరించారు. పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరగాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పొరపాట్లు చేయవద్దు, వివాదాలకు తావు లేకుండా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పరిశీలనలో ఈసీఐ సూచనలు పాటించాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో యంత్రాంగం అప్రమ త్తంగా వ్యవహరించాలన్నారు. ఆర్వో ఆదేశాలను అనుసరిస్తూ బాధ్యతతో విధులు నిర్వర్తించా లన్నారు. సకాలంలో ఓట్ల లెక్కింపు కేంద్రానికి సిబ్బంది చేరుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో సమస్యలు ఉత్పన్న గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ చెప్పారు. ఈవీఎం యంత్రాలలో ఓట్ల లెక్కింపు, ఈటిపిబిఎస్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విధానంపై చిత్రాలను చూపుతూ శిక్షణ ఇచ్చారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను ఆయన వివరించారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈసీఐ మార్గదర్శకాలు, పాటించాల్సిన విధానాలపై చక్కగా శిక్షణ ఇచ్చారు. అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్ ఓ లు, శిక్షణ నోడల్ ఆఫీసర్ బివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## విసి రెడ్డిని కలిసిన మాగుంట రాఘవరెడ్డి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి రెండో వార్డు కౌన్సిలర్ టిడిపి నాయకులు వేమిరెడ్డి చెన్నారెడ్డిని ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి తనయుడు రాఘవ రెడ్డి మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు మంగళవారం దర్శిలో కలిసిరారు. ఇటీవల సర్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లో గొడవ జరిగింది. ఆ కేసుకు సంబందించి విసి రెడ్డి రిమాండ్



చేసి బెయిల్‌పై బయటకు వచ్చారు విసిని మాగుంట రాఘవ రెడ్డి, దర్శి మాజీ ఎమెల్యే నారపు శెట్టి పాపారావు పరామర్శించారు. టిడిపి అండగా నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజ్జం సుబ్బారెడ్డి, తాళ్ల ఇంద్ర సేన రెడ్డి, గోపన బోయిన ఫిలిప్ రాజు, మందలపు అశోక్ దర్శి, కురిచేడు, దొనకొండ, తాళ్లూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాగం కొండారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ 101వ జయంతి ఉత్సవాలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, పద్మశ్రీ, డాక్టర్, నందమూరి తారక రామారావు 101వ జయంతి ఉత్సవాలు, మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎయంసి చైర్మన్ మండవ రంగారావు, శుద్ధపల్లి అనిల్, శుద్ధపల్లి నరసింహారావు, శుద్ధపల్లి సుబ్బారావు, నాయుడు భానుచందర్, అన్నమనేని సుబ్బారావు, పాటిబండ్ల అజయ్ బాబు, ముళ్ళూరి మురళి, చింతల శ్రీనివాసరావు, రావి నరసింహారావు, రావి వరప్రసాద్, రావి మహేష్, నాగన్నపాలెం సర్పంచ్ కాకర్ల విజయ్, బురేపల్లి సర్పంచ్ రావి శేషయ్య, ఐ టిడిపి నాగరాజు, నవీన్, జోసఫ్, ముచ్చు సుబ్బారావు, గడ్డం రవి, మొనపాటి రామకృష్ణ, నారిపెద్ది వరహాల చౌదరి, మండవ వెంకట్రావు, మండవ గోపీచంద్, పారా నరసింహారావు, పోకూరి



శ్రీనివాసరావు, కోడూరు లక్ష్మీనారాయణ, పాటిబండ్ల చెంచయ్య, కాకర్ల వాసు, అడ్డాల రవి, కాట్రగడ్డ వెంకట కృష్ణయ్య, వడేంపూడి శ్రీనివాసరావు, యలమంద పంతులు, మండవ ప్రతాప్, మద్దా అంజయ్య, సుధాకర్, చుండూరి చలపతి, రాజు, కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## పూణేలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**- కేక్ కటింగ్ చేసిన మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, నాయకులు**

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్న మహానటుడు, టిడిపి వ్యవస్థాపకులు, మాజీముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం మంగళవారం మహారాష్ట్రలోని పూణే నగరంలో



మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అభిమానుల హర్షధ్వానాలమధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. ఈసందర్భంగా వెంగయ్య, నాయకులు మాట్లాడుతూ సినీరంగంలో రారాజుగా రాణించి అన్నివర్గాల ప్రజలను మెప్పించే విధంగా జానపద పౌరణిక సాంఘిక చిత్రాల్లో నటించారని బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారం చేపట్టి పాలనారంగంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేసి ప్రజాభిమానాన్ని పొందిన మహానేత ఎన్టీఆర్ అని అంతేకాకుండా ప్రభుత్వ, పార్టీ పదవుల్లో అన్నివర్గాలకు ప్రాతినిధ్యం కల్పించిన మహానాయకుడు యన్టీఆర్ అని ప్రతిఒక్కరు ఆయన ఆశయాల అడుగుజాడల్లో నడవాలని తెలిపి యన్టీఆర్ కు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య,గూడంశెట్టి రవికుమార్, ఆర్.కె.వలి, పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు, స్థానిక తెలుగు ప్రజలు పాల్గొన్నారు.

## జూన్ 6 వరకు 144 సెక్షన్ అమలు: సీఐ కృష్ణయ్య

అద్దంకి, మేజర్‌న్యూస్ : జూన్ నాలుగోతేదీన సార్వత్రిక ఎన్నికల ఓట్లలెక్కింపు నేపథ్యంలో జూన్ ఆరవ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని సీఐ కృష్ణయ్య తెలిపారు.అప్పటి వరకు ప్రవర్తనానియమా వళికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆరో తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని అందుకు నియోజకవర్గ



ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. నలుగురు అంతకంటే ఎక్కువ గుమ్మి కూడి ఉండరాదన్నారు. ఎన్నికల ఫలితాల రోజు ఎవరి ఇళ్లకి వారు పరిమితం కావాలన్నారు. అవసరం లేకుండా జిల్లాకేంద్రం బాపట్ల వెళ్లే వీలు లేదన్నారు. కేవలం లెక్కింపు ఏజెంట్ల ను మాత్రమే అనుమతిస్తామన్నారు. ఊరేగింపులు, బాణాసంచా కాల్చటం నిషేదం అన్నారు.అద్దంకి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఎవరూ చేరరాదని, ఇతరులను కవ్వింపు చర్యలకు పాల్పడరాదన్నారు. ఎన్నికలరోజు నియోజకవర్గంలో ఎలాంటి ఘర్షణ లేకుండా ప్రశాంతంగా జరిగిందని, అలాంటి వాతావరణమే ఎన్నికల ఫలితాల రోజు కూడా ఉండేలా ప్రజలు సహకరించాలని సూచించారు. పోలీసు హెచ్చరికల్ని ఖాతరు చేయనట్లయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే పోతులరామారావు ఆధ్వర్యంలో కొండేపి రోడ్డులో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి రామారావు పూలమాలలు



వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు సినీ, రాజకీయ రంగాలలో తిరుగులేని నాయకుడిగా పేరుప్రాఖ్యతలు సంపాదించి తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పారని కొనియాడారు. ఎన్టీఆర్ లాంటి నాయకుడు నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుల నరసింహారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కామని నాగ శ్రీను, స్థానిక టీడీపీ నాయకులు చిడిపోతు వేంకటేశ్వర్లు, కామినేని కోటేశ్వరరావు, రావూరి సతీష్ బాబు, నార్నె హరిబాబు, చదలవాడ వేణు, చిడిపోతు నాయుడు, లక్ష్మయ్య, కసుకుర్తి శ్రీధర్, వాణినగర్ తెలుగు యువత, జనసేన యువత, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్లను బత్తుల పద్మావతి ఆకస్మిక తనిఖీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు సెక్టార్ పరిధిలోని అంగన్వాడి సెంటర్లను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉలవపాడు-4, కొల్లూరుపాడు-2 అంగన్వాడి సెంటర్లలో కోడిగుడ్లు, పాలు, బియ్యం, కంది పప్పు, నూనె, బాలామృతం, బాల సంజీవిని, టి.హెచ్.ఆర్,



ప్రీస్కూల్, బరువు ఎత్తు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు న్యూట్రిషన్ సక్రమంగా అందించాలని ఆమె అంగన్వాడి వర్కర్లకు ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో పిల్లలకు మంచినీరు అందుబాటులో ఉంచాలని,ఎత్తు-బరువు లేని పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రత్యేక ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులను సూచించారు. అంగన్వాడీ సెంటర్లలోనే రిజిస్టర్లు అన్ని ఉండాలని, అలాకాకుండా రిజిస్టర్లు ఇంటికి తీసుకుని వెళ్లిన కార్యకర్తలకు మెమోలు జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసి బాలలకు అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. టీనేజ్ గర్భవతులు సిహెచ్‌సి సెంటర్‌కు డెలివరీ కోసం వస్తున్నట్లు గుర్తించారు. గర్భవతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిడిపిఓ బి.విజయ కుమారి, సూపర్వైజర్ కె.అంజమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ 101వ జయంతి వేడుకలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీసులో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి కార్యక్రమం వివిధ రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు,సాధికార సమితిరాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులుతో



ఘనంగా నందమూరి తారక రామారావు 101వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మారెళ్ళ వెంకటేశ్వర్లు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, చాత్తాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబరలక్ష్మి నారాయణ బాబు, టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియోజవర్గ కన్వీనర్ పూరిమెట్ల యల్లయ్య, వివిధ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ జయంతి కార్యక్రమంను విజయవంతం చేశారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

దొనకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు దొనకొండ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు



లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజలకు సేవ చేసే అందుకే పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, దుగ్గెంపూడి చెంచయ్య, కొమ్మతోటి సుబ్బయ్య, కమ్మ వెంకటనారాయణ, బసవయ్య, మల్లికార్జున శర్మ, తోట వెంకటేశ్వర్లు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ వి.ఆర్.ఓ మృతి

దర్శి, మేజర్‌న్యూస్: మండలలోని సామంతపూడి వి.ఆర్.ఓగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన బోడపాటి సాంబయ్య మృతి చెందినట్లు తెలిపారు. మృతుని స్వగ్రామం ముండ్లమూరులో గుండె పోటుతో మృతి చెందారు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె కలరు. కుమారుడు, కుమర్తె అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. ఆయన మృత దేహాన్ని పలువురు సందర్శించి సానుభూతిని తెలిపారు.

## వైసిపి అభ్యర్థి దద్దాలను సత్కరించిన ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి దద్దాలనారాయణయాదవ్ మంగళవారం బెంగుళూరు వచ్చిన సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో మీఅందరి ఆదరాభిమానాలు పొంది విజయభావుటా ఎగురవేయబోతున్నామని కష్టపడిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలుపుతున్నట్లు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అద్భుత విజయం సాధించి అధికారం చేపడుతున్నట్లు నాయకులకు దద్దాల తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## బెంగుళూరులో దద్దాలకు ఘనస్వాగతం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్‌కు మంగళవారం బెంగుళూరు నగరంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, నియోజకవర్గ వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిగిన ఎన్నికల గురించి చర్చించుకుని నియోజకవర్గంలో మీఅందరి కృషితో వైసీపీ గెలుపు ఖాయమని అందుకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో రెండవసారి వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని రాష్ట్ర ప్రజలు వైసిపి వైపు మొగ్గుచూపారని అందరికృషి అభినందనీయమని మీఅందరికి రుణపడి ఉంటానని దద్దాల నాయకులతో అన్నారు. ఈ కార్యక్రమంలో దద్దాలకు స్వాగతం పలికినవారిలో ముత్యాల నారాయణరెడ్డి, పలువురు మండల నాయకులు ఉన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి చర్యలు చేపట్టాలి: బెజవాడ శివయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంస్థకు, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం ప్రభుత్వం, ఎల్ఐసీ సంస్థ తగిన చర్యలు తీసుకోవాలని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య డిమాండ్ చేశారు. ఒంగోలు బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశం మంగళవారం నాడు స్థానిక ఎల్ఐసి ఆఫీసు నందు యూనియన్ బ్రాంచి అధ్యక్షులు మేడిద వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బెజవాడ శివయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 12 లక్షల మంది ఏజెంట్ల కృషి కారణంగా సంస్థ యొక్క అనేక పాలసీలు ప్రజలకు చేరువవుతున్నాయని అన్నారు. అన్ని రాష్ట్రాలలో ఏజెంట్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రాట్యుటీ మొత్తాన్ని 15 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు కే. బాలచంద్రం, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ యస.డి.ెంహమాన్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి వై. ప్రసాద్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎ.ఫణి, పి.చైతన్య, ఏవోఐ జిల్లా అధ్యక్షులు రామకోటి రెడ్డి, యూనియన్ నాయకులు పి.మహేష్, సిహెచ్ వి సుబ్బారెడ్డి, ఎన్ బసవయ్య, సిహెచ్ నరసింహారావు, ఎం సుబ్బారావు, కే.వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీనివాసరావు, యం.పురుషోత్తం, కే ప్రసాద్, పి సుబ్బారావు, శ్రీనివాసరావు, బి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి కీర్తిని దేశ విదేశాల్లో చాటిన ఎన్టీఆర్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగువారి ఆత్మగౌర వాన్ని,కీర్తి ప్రతిష్టలను దేశ విదేశాలలో చాటిన మహో న్నత వ్యక్తి పద్మశ్రీ,స్వర్గీయ నందమూరి తారక రామా రావు అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 101వ జయంతి కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో బట్టు మల్లికార్జునరావు,యడ్ల జయశీల రావు,కనపర్తి సుం దర్రావు, జంగం శ్యాంసన్,హసన్ బేగ్, ఇంతియాజ్,చల్లా నాగరాజు,డొక్కు శ్రీనివాసరావులు, లంకా మురళి, ప్రసాద్,కటకం కుమారస్వామి,కంభం సుధీర్, కనపర్తి రమేష్,వక్కడాల ఆనంద్,కొలుసు శ్రీమ న్నారాయణ, వేల్పూరి నాగేశ్వరరావు,వేల్పూరి వెంకట్రావు, పద్మజ సుబ్బు తో పాటుఅధిక సంఖ్యలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి





హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101 జయించిన పురస్కరించుకొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుప తిరెడ్డి, ముక్కు నర్సారెడ్డి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయ కులు హనుమంతునిపాడు ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరస య్య గాయం తిరుపతిరెడ్డి, రెడ్డెమ్ తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, కుం దూరు నారాయణరెడ్డి, వెలుగొండ రెడ్డి గాయంవరిపల్లి లాజరేస్ పోలయ్య నాగూరు కత్తి తిరుపపా లు ,గం టా హరనాథ్ రెడ్డి కత్తి అజయ్ కత్తి మత్తయ ఏ చెన్న య్ గంటా ఆదినారాయరెడ్డి గంటా రవి యక్కంటి వెంకట నారాయణ రెడ్డి కొప్పుల బాల వేంకటేశ్వర రెడ్డి గంటా బలగురవరెడ్డి, మల్లె బోయిన గంగరాజు యాదవ్ గుమ్మ కొండయ్య, కాటేపల్లి చినావులయ్య, కుందూరు శ్రీరామ్ రెడ్డి, గట్ల కృష్ణారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్రా తిరుపతిరెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, దేవి రెడ్డి రాజారామిరెడ్డి సుం కిసాల కృపయ, ఆలా బసవయ్య, నాగూరి కోటయ్య, బెల్లంకొ ండ రంగనాయకులు, బత్తుల రాజేంద్రప్రసాద్, శెట్టి దేవ సహాయం, బుర్రి చిన్న గురవయ్య, వద్దిమడుగు లక్ష్మయ్య, నాలి గంగాధర్, బెల్లంకొండ నాగూర్,మేకల పోలయ్య, సాని కొమ్ము బ్రహ్మారెడ్డి, డాక్టర్ సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, తా ని గుండాల వెంకటరామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, నల్లబోతుల రమణయ్య, వంట్రా శీను, పగడాల శ్రీరాములు రెడ్డి, గొల్లపల్లి ఆచారి, దేవి రెడ్డి గోపాల్ రెడ్డి, సాని కొమ్ము ఆంజనేయ రెడ్డి, మల్లెల తిరుప తయ్య, బూచి చిన్న కోటిరెడ్డి, ఆకుపాటి శ్రీనివాసులు, మురారి శ్రీనివాసులు, పెంచగల రామకృష్ణ, గోరా వెంకట రంగయ్య, మదాల గరటయ్య, ముక్కు శ్రీనివా సులు రెడ్డి, కట్ట రాం బాబు, సూరపురెడ్డి రామలిం గారెడ్డి, కూడలి దసరాద తెలుగు దేశంకార్యకర్తలు నాయకులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది.

**వాడవాడలా ఎన్.టి.ఆర్ జయంతి వేడుకలు**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రతి గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని శంకరాపురం, పెద్ద రావిపాడు గ్రామంతోపాటు పలు గ్రామాలలో ఎన్.టి.ఆర్ 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్.టి. ఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమాలుకు పంచి పెట్టారు.

# శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం సాయంత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రద్యుమ్న కుమార్.. రంగస్వామి అయ్యంగార్, వేద పండితులు పొదిల భాను ప్రకాశ శర్మ.. శనగవరపు రవితేజ శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణ, రామాయణ, భారత, భాగవత, భగవద్గీత పారాయణతో పాటు భక్తి సంకీర్తనల ఆలాపన జరిగాయి. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. జూన్ 15 నుండి 19వ తేదీ వరకు జరిగే శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు ఆలయ నిర్వాహకులు కోరారు.

# వెంటనే అండర్ -19 క్రికెట్ టీం సెలక్షన్స్ ఆపాలి: రాయపాటి జగదీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అండర్ 19 క్రికెట్ టీం క్రీడా స్ఫూర్తికే అవమానమని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ విమర్శించారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు కేంద్రంలో మంగమూరు రోడ్లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్లో అండర్ 19 క్రికెట్ టీం సెలక్షన్స్‌లో బాగా ఆడే క్రికెటర్‌లకు అన్యాయం జరిగిందన్నారు. డబ్బు, రికమండేషన్ ఉన్న వాళ్ళకి మాత్రమే క్రికెట్ టీంలోకి సెలక్షన్ చేశారని క్రీడాకారుల అభిప్రాయాలు తెలుసుకోగా ప్రతి ఒక్క క్రీడాకారులు కూడా సెలక్షన్ కమిటీకి సంబంధంలేని, కోచ్ లెఫ్ట్ శ్రీను అనే అతను క్రీడాకారులకు విరుద్ధంగా రికమండేషన్ల వున్నవాళ్ళను సెలెక్ట్ చేశాశారన్నారు. ఏసీఏకి సంబంధం లేని కోచ్ లెఫ్ట్ శ్రీను వల్ల బాగా ఆడే క్రీడాకారుల అన్యాయం జరిగిందని, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రకాశం జిల్లాకు క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధికి కోట్ల రూపాయలు ఇచ్చి గ్రౌండ్ను అభివృద్ధి చేయాలని చెప్తే పేద క్రీడాకారులకి అందుబాటులో ఉండి సెలెక్ట్ చేస్తే బాగుంటది కానీ సెలక్షన్ కమిటీ లో ఉన్న వాళ్ళు అస్సలు వాళ్లకు సంబంధం లేని విధం గా వుంటూ లెఫ్ట్ శ్రీను అనే ఏసిఏకి ఎటువంటి సంభంధం లేని అతను సెలక్షన్ చేయటం క్రీడా స్ఫూర్తికి విరుద్ధమన్నారు. వెంటనే సెలెక్షన్ కమిటీ అండర్ 19 టీం ఆపాలని, గ్రౌండ్లో క్రీడాకారులు అభిప్రాయాన్ని తెలుసుకొని క్రీడాకారులు ప్రపంచ స్థాయిలో క్రికెట్ ఆడి ప్రకాశం జిల్లాకి మంచి పేరు తేవాలని రాయపాటి జగదీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నర్సాపురం కృష్ణ, ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, రాము, సాయి, శ్రీనివాస్, సురేంద్ర, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు ఇంటిపై పెట్రోల్ బాంబుతో దాడి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జంగా నరసపల్లె గ్రామంలో సోమవారం అర్ధరాత్రి అదే గ్రామానికి చెందిన తిట్ల నారాయణ అనే ఉపాధ్యాయుని ఇంటిపై పెట్రోల్ బాంబుతో దాడి చేసిన సంఘటన జరిగినది. ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం పందువ పంచాయతీలోని జంగా నరసయ్య పల్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గుర్తుతెలియని దుండగులు దాడి చేశారు అర్ధరాత్రి గుర్తుతెలియని కొందరు వచ్చి బీరు బాటిళ్లతో పెట్రోల్ పోసుకొని దానికి గుడ్డ చుట్టి నిప్పు పెట్టి ఉపాధ్యాయ ఇంట్లో విసిరి వేశారు. ఆ బాటిల్ ఇంటి గేటు తగిలి బయటపడి ఒకసారి పేలింది హఠాత్తుగా బాంబు పేలి శబ్దం రావడంతో ఉపాధ్యాయుడు లేచి చూడగా బీరు బాటిల్ పెట్రోలు మండుతూ ఇంటి ముందు పడి ఉంది అటువైపు చూడగా గుర్తుతెలియని దుండగులు పరిగెత్తుతూ కనిపిం చడం జరిగినది. ఈ మేర ఉపాధ్యాయుడు తీట్ల నారాయణ స్థానిక ఎస్సై శివకి ఫిర్యాదు చేయగా మంగళవారం నాడు సిఐ కనిగిరి డిఎస్పి రామరాజుకు పామూరు సిఐ శ్రీనివాసరావుకు తెలపగా వారు వచ్చి సంఘటన స్థలములో పరిశీలించి అక్కడ వేలు గుర్తులు సేకరించి పోరానిక్స్ ల్యాబ్‌కు పంపిం చినట్లు వారు తెలిపారు దీనిపై సమగ్ర విచారణ చేస్తానని డిఎస్పి తెలిపారు త్వరలోనే దుండగులను పట్టుకుంటామని ఆయన అన్నారు. ఈ మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు. వారి వెంట వెలిగండ్ల ఎస్ఐ శివ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ విషయం తెలిగానే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు ఇంద్రభూపాల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, విజయ భాస్కర్, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## నేడు కనిగిరిలో ఎస్పీ సమావేశం



హనుమంతునిపాడు, మేజర్ న్యూ స్: మండల పరిధిలోని 23 పంచా యితీల తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బూత్ కమిటీ సభ్యులు అనుబంధ సంస్థల అధ్యక్షులు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ముఖ్య నాయకులు నేడు కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్ నందు జరుగు ఎస్పీ సమావేశానికి మండల నాయకులందరూ పాల్గొనాలని హనుమంతునిపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతల విషయం గురించి జిల్లా ఎస్పీ సమావేశం జరుగుతుందని హనుమంతుని పాడు ఎస్సై పులి శివ నాగరాజు తెలియజేశారు.

## ఎన్‌సీపీ క్యాంపును సందర్శన



టంగుటూరు, మేజర్‌న్యూస్: డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎన్సీసీ (ఎపి,టి) ఎయిర్ కామోడోర్ వి.మధుసూధన్ రెడ్డి మంగళవారం, ఒంగోలులో 34 ఆంధ్ర బటాలియన్‌ను, వార్షిక శిక్షణ శిబిరంలో జరుపుకునే కార్యకలాపాలను సందర్శించారు. కష్టమైన ట్రైనింగ్ విధులను, ఓబ్జాకల్స్ ట్రైనింగ్ విధులను కాడెట్లకు, నెల్లూరు జిల్లా నుండి సంబంధించిన ఎన్సీసీ అధికారులు చూపించినట్లు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ గుంటూరు గ్రూప్ ఎన్సీసీ, అది సంబంధించిన జిల్లాలలో విడుదల యూనిట్ల పరిశీలన కోసం రాజ్య సందర్శనకు వెళ్ళినట్లు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కాడెట్లను విముక్తం చేసి, యువత సాహసం, సమర్థత ప్రాముఖ్యతను వివరించారు.

